

# కపిధ్వజం

డి. వీరభద్రరావు

రామ రావణ మహాయుద్ధం ముగిసింది. యుద్ధం ముగియటమే కాదు, శ్రీరాముడు తన అవతారాన్ని చాలించి, కృష్ణావతారమెత్తాడు.

అది ఉత్తుంగ మహాతరంగాలతో నిండిన సముద్రతీరం. అర్జునుడు సముద్రతీరానికి వచ్చి, సముద్రం వంక చూస్తూ, ఇక్కడే కాబోలు రాముని కపిశ్రేష్టులంతా లంకకు వారధి కట్టినది. అసలు రాముడికి చేతనైతేగా? రెండు ఘడియలలో శరపరంపరలతో వారధి కట్టివేసేదానికి మహాపర్వత ఖండాలు దొరలించుకొని వచ్చారు మర్కటవీరులంతా అని అనుకుంటూ ఉన్నాడు.

అంతట్లోకే హనుమంతుడు ఎక్కడినుంచో వచ్చి "ఎవడవురా నీవు? ఏమిటంటున్నావు?" గద్దించి పలికాడు భుజంమీది గదను క్రిందకు దింపుతూ.

"ఈ కోతేదో వాగుతుందే? ఈ సేతురక్షణకి కాబోలు ఇంకా జీవించిఉంది." అని అర్జునుడు తనలో అనుకొని, "ఏమీ లేదు కపిశ్రేష్టా! నీ ముఖం ఎంత సౌందర్యంగా ఉందో వర్ణిస్తున్నా." అన్నాడు.

ఈ మాటలకు హనుమంతునికి బలే కోపం వచ్చింది. "ఏమిటీ, నన్నే వెక్కిరిస్తున్నావ్? ఈ గదాదండం నీ శిరమును వెయ్యి ముక్కలు చేస్తుంది. జాగ్రత్త!" అని హెచ్చరించాడు.

"ఈ జాగ్రత్తల కేమిలేవోయ్. ముందు నీ వెవడవో చెప్పు? పాండవ మధ్యముడైన అర్జునుడు అడుగుతున్నాడు. ఇప్పటికైనా తెలిసిందా?" అని అర్జునుడు అన్నాడు నవ్వుతూ.

"మా భీముని సోదరుడవు గనుక నీ మొదటి తప్పు క్షమించాను. ఇక నా రాముని దూషించితివా నా వాలం నీ మెడకు ఉచ్చుబిగించ గలదు." అన్నాడు హనుమంతుడు.

"ఓహో! రాముని బంటువగు వాయుసుతుడవా? నిన్ను చూడగానే తెలిసిందిలే. నీవు కూడా మోశావు కదూ పర్వతాలు, ఈ వారధి కట్టడానికి. చేతులో ఉన్న తూణీరాలతో సేతుబంధనం చేయలేక పర్వతాలకోసం పరుగెత్తించిన ఆ చేతకాని ప్రభువు నెట్లా కొలిచారయ్యా మీరంతా?" అని కిరీటి అన్నాడు.

"ఆ...ఆ నా ప్రభువునే పరిహసిస్తావ్? యమ దర్శనానికి వెళ్ళ ఉద్దేశ్యపడుతున్నావా?" అన్నాడు గద పైకెత్తుతూ.

"అహ్హా...హ్హా! చేతగాకపోతే సరి. ఈ మర్కటవీరుడికి మిడిసిపాటు ఎక్కువలాగుందే!" అని అర్జునుడు అన్నాడు.

"అట్లాగురా దారికి. నిరూపించి చూపించి నీ వని పద్దు. బాణాలతో నిర్మించు వారధి. పెటపెటమని విరుగగొట్టి సముద్రంలో కలుపుతా. అట్లా చేయకపోతే నీకు దాసుణ్ణి... తెలిసిందా?" అన్నాడు హనుమంతుడు గంభీరంగా.

"ఒక్క అంగైనా కదిల్చావా ఈ క్షణం అగ్నిప్రవేశం చేస్తా!" అని అర్జునుడు రివ్వుమంటూ ఒక బాణం వదలి, దాని వెనుక శరపరంపరలతో వారధి నిర్మించాడు. హనుమంతుడు వారధి సమీపించి,

## కపిధ్వజం

బొటనవ్రేలితో వారధిని నొక్కినాడు. అట్లా అదమటంతో వారధి పెళపెళా అని విరిగి నీటకలిసింది. అదిచూచి అర్జునుడు "ఒక్క బాణమైనా నిలువలేదే? ఏమిటి ఆశ్చర్యం!? నా విల్లంబులు, నా విలువిద్య నాశక్తి ఇంతేనా? హనుమంతా! నీ పంతమే నెగ్గింది. ఇదిగో పందెం ప్రకారం అగ్నిలో ప్రవేశిస్తున్నా."

"పిచ్చివాడా! పో, పో! ఇక నీదారిని నీవు వెళ్ళు. ఇంకెప్పుడు ఇటువంటి తెలివి తక్కువ పందాలు వెయ్యకు. అగ్ని రగల్చడానికి నీకెక్కడ నిప్పు ఎక్కడ దొరుకుతుంది?" అన్నాడు మారుతి.

"పాండుకుమారులు సత్య వాదులు, వాయుపుత్రా! నా బాణంతో ఈ భూమిచే అగ్నిని కక్కిస్తా." అని అర్జునుడు ఒక బాణం తీసి భూమిపై కొడతాడు. భూమి అగ్నిమంటలు వెదజల్లుతుంది. అర్జునుడు అగ్నిచుట్టూ ప్రదక్షిణం చేస్తూ "హే కృష్ణా! ఆపద్బాంధవా!" అంటూ మంటలలో దుముకబోయాడు.

అంతలోనే ఎచ్చటినుంచో ఒక విప్రవరుడు వచ్చి, "ఆగండి, ఎవరయ్యా మంటలో దుమికేది? ఏమిటి ఘోరం? ఆత్మహత్య చేసుకుంటున్నారా!" అని అడిగాడు జాలితో.

అతడి మాటలకు అర్జునుడు అగ్నిలో దుముకక ఆగాడు. హనుమంతుడు "మేమిరువురం పందెం వేసుకున్నాము. ఇతడు బాణాలతో వారధి కట్టేటట్లు, నేను దానిని



# కపిధ్వజం

విరగకొట్టేటట్లును. నేను వారధి విరగకొడితే అతడు అగ్నిప్రవేశం చేసేటట్లు, వారధి విరగకొట్టలేక పోతే నేనతనికి దాస్యం చేసే టట్లూను. నేను, అతడు నిర్మించిన వారధిని విరగగొట్టాను. వద్దంటే వినకుండా అతడు అగ్నిలో దూకుతానంటున్నాడు.”

“సరిసరి. అదా సంగతి! అసలు మధ్యవర్తి లేనిదే పందెం ఏమిటి?



మతాబాల తమాషాలు!
తెలుగు బాలలకు నిషాలు!

—ఫోటో: ఎస్. రామకృష్ణ.

ఇదివరకు మీరేమి చేశారో, ఏమి జరిగిందో నేను చూడలేదు. ఈ సారి వారధి కట్టవోయ్ అర్జునా.” అని బాపడు అనగానే అర్జునుడు వారధి నిర్మించాడు. హనుమంతుడు వారధి సమీపించి మొదట బొటన వ్రేలుతో నొక్కి తరువాత పాద మంతా మోపినాడు. కాని ఫలితం శూన్యం. తన బలమంతా ఉప యోగించాడు. వారధి జంక లేదు. దానిలో ఉన్న మహత్తర శక్తిని గ్రహించాడు. ఆ శక్తి తన ప్రభువుదేనని, ఆ ప్రభువే విప్ర వరుడని, ఆ విప్రుని పాదాలపై బడి, “ప్రభూ! శ్రీరామచంద్రా! ఎన్నాళ్ళకు దర్శన మిచ్చావు తండ్రీ? ఏదీ నీ దివ్యమంగళ విగ్రహం ఒకసారి చూపించవా?” అని ఆ విప్రుని పాదాలపై పడి నమస్కరించాడు.

అంతట ఆ బాపడు, “వత్సా! ఇక లే. నీ అనిర్వచనీయమైన భక్తి సూత్రాలతో నన్ను నీహృదయంలో బంధించావు కదూ. చూడు నా విశ్వ రూపం.” అనగానే హనుమంతుడు లేచి ఆ శ్రీరాముని విశ్వరూపం చూచి “ప్రభూ! ధన్యుడనయ్యాను తండ్రీ. నీ ఆనజవదాటను (అర్జునుని వైపు తిరిగి) అర్జునా! భక్తపక్షపాతి యైన శ్రీరాముని కరుణ చూర గొన్న నీశక్తే గెలిచింది. రాముని ఆజ్ఞ ప్రకారం నేను నీకు దాసుణ్ణి. రాబోయే మహాభారత సంగ్రా మంలో నేను నీరథపతాకనై నిన్ను కాపాడుతా. నీ శత్రువులను చీల్చి చెండాడుతా. నా ప్రభుని దర్శనం చేయించిన నీకిదే సహస్రనమస్కా రాలు. నేడెంత సుదినము. రామ-

# దిబ్బు [illegible]

## జి. సాంబశివరావు

'దిబ్బు దిబ్బు దీపావళి, మళ్ళీ వచ్చే నాగుల చవితి.' ఇది చిన్నప్పుడు దీపావళి పండగ వచ్చినప్పుడు, అమ్మమ్మ కట్టి ఇచ్చిన గులకచమ్మల పొట్లాన్ని త్రిప్పుతూ, అది ఏకధారగా అగ్నిచక్రంలాగా చుట్టూతిరిగేదాకా తిరుగుతూ, పాడుతూ వుండేవాళ్లం. ఇది ఇరవయ్యో, ఇరవైరెండో సంవత్సరాల క్రిందటి మాట. ఆతర్వాత పల్లెటూళ్ళకు దూరమై, బస్తీలు పట్టాం. అక్కడ పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, నేల టపాకాయలు, తాటాకు టపాకాయలు, జిల్లీలు, తోటాలు ఇవ్వి వచ్చాయి. ఇవి పల్లెలకు వస్తాయి. కాని బస్తీలకు దిబ్బుడుపొట్లాలు రావు. వాటిని అమ్మమ్మలు చేస్తారు. ఇప్పుడు అమ్మమ్మలుగూడా కాఫీలు పుచ్చుకుంటున్నారు. ఇప్పుడు పల్లెల్లో గూడా దిబ్బుడు పొట్లాలు కన్పించవు. దిబ్బు లేదు. దీపావళి లేదు. మళ్ళీ నాగులచవితి రావడమూ లేదు. ఎందు చేత? ఇప్పుడు బస్తీల్లో రోజూ దీపావళే. ఇక పల్లెలంటారా? బస్తీలవాళ్లకు అవి గబ్బిలాయలు. అందువల్ల ఇక్కడ చీకటిని అక్కడకు పట్టిస్తున్నారు.

*  *  *

పూర్వం నరకాసురుడనే రాక్షసుడు అసలు లోకానికే చీకటి పట్టించాడు. లోకమే గబ్బిలాయి అనుకున్నాడు వాడు, పాపం, బస్తీ అంతా తనలోనే కరడు కట్టినట్లు. పదివేలమంది కన్యల జీవితాన్ని చీకటి చేసేద్దామనుకున్నాడు. పదహారు వేల కొంపలు కూలుద్దామనుకున్నాడు. ఇంకా చాలాచేశాడుగాని కృష్ణమూర్తికి వాటి కన్నా, ఈ పదహారు వేలమందే మనస్సుకు తగిలారు. కృష్ణుడు నల్లటివాడే అయినా, ఆయనకు అమవాస్య అంటే గిట్టదు. అది తనకన్నా నలుపేమో! లోకానికి నరకుడు తెచ్చిన నలుపు అంతకన్నా చిక్కనిదేమో! ఆయనకు కోపంవచ్చింది. కోపంవచ్చి అమావాస్యనాడు లోకంలో దీపాలు వెలిగించి దోషాన్ని కడిగివేద్దామనుకున్నాడు. సత్యభామమ్మవారిని పిలిచి, "ఏమండీ! రాణిగారు! మీరేమంటారు" అని అడిగారు. ఆమె నరకుణ్ణి చతుర్దశినాడు చంపండి. అమావాస్యనాడు దీపాలు వెలుగుతాయంది. ముక్కుతిమ్మన్నగారు ఒక్క పద్యంలో ఒకటిన్నర బంతులుమాత్రం ఉపయోగించి, ఎవ్వరూ చెప్పలేనంత గంభీరంగా "హరి

---

రామ – సీతా రామ." అని పాడుతూ శ్రీరామునకు నమస్కరించి, వెళ్ళిపోయాడు తపస్సుకై ఉదయాద్రి శిఖరానికి.

హనుమంతుడు దృష్టికి గోచరించినంతవఱకు అర్జునుడు చూచి పిదప శ్రీరామునివంక చూశాడు. కాని, అక్కడ రాముడూ లేడు భీముడు లేడు. శ్రీకృష్ణుడు సిద్ధమయ్యాడు. ఆ మర్మాన్ని అర్జునుడు గ్రహించి, "బావా! ఎంత నాటకమాడావయ్యా? సరీగా సమయాని కొచ్చావు. లేకపోతే అగ్నికాహుతై పోదునుసుమా. సర్వాంతర్యామివి. నీకు తెలియని పనులు గలవా?" అన్నాడు.

"చాలుగాని ఇకముందెప్పుడు ఇటువంటి పందాలు వేయకు. హనుమంతుడు సామాన్యుడనుకొన్నావా? సమయానికి రాకపోతే ముందు జరుగబోయే మహాభారత యుద్ధభారమంతా ఎవరికి వదలిపెడదామనుకున్నావ్?" అన్నాడు కృష్ణుడు. ★


## శుభాకాంక్షలు:

యుగయుగాల మన సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నము 'దీపావళి'. రాజ్యము, ప్రజలకు ఒకవంక సుహృద్భావము - మరొకవంక వ్యష్టిగా, సమష్టిగా జాతికి క్షేమ, భద్రతలు ఈ దీపావళీ శుభసందేశములో ఇమిడి యున్నది.

ఆశానందాలనిలయమైన యీ పవిత్రసమయాన జాతీయ నిర్మాణానికి జరిగే ప్రతి యత్నానికి చేయూత నివ్వడమే 'హిందుసాన్' పరమవాంఛ.

### హిందుస్థాన్ కో ఆపరేటివ్ ఇన్సురెన్స్ సొసైటీ లిమిటెడ్,

హిందుస్థాన్ బిల్డింగ్స్, కలకత్తా 13.

బెసెంట్ రోడ్డు,<br>గవర్నర్ పేట<br>విజయవాడ 2.

ఐ. కె. రాయ్, బి. ఏ.<br>బ్రాంచి మేనేజర్.